COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : జనవరి 7, 2016
విజయవాడ

# "అసైన్డ్" చట్టాన్ని సవరించవద్దు/ అసైన్డ్ భూములను పెద్దలకు కట్టబెట్టవద్దు

అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ పేరిట సామాన్యుల అనుభవంలోని భూములను పెద్దలకు కట్టబెట్టేందుకు రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తోంది.

అసైన్డ్ భూముల చట్టం (1977) ప్రకారం అసైన్డ్ భూములను అమ్మడం లేదా కొనడం నేరం. ఎక్కడైనా భూములు అన్యాక్రాంతమైతే వాటిని తిరిగి అసైన్‌మెంట్ పొందినవారికి లేదా వారి వారసులకు స్వాధీనం చేయవలసి ఉంది. అన్యాక్రాంతమైన భూములను తిరిగి అసైన్డ్‌దారులకు అప్పగించవలసిన ప్రభుత్వం "క్రమబద్ధీకరణ" పేరుతో పెద్దలకు ఆ భూములను దఖలు పర్చాలని పూనుకోవడం అసలు లక్ష్యాన్ని దెబ్బతిస్తోంది.

రాష్ట్రంలో 28లక్షల ఎకరాలు అసైన్డ్ భూములున్నాయి. వాటిలో 8 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు ప్రభుత్వ ప్రాథమిక సర్వే తెలిపింది. వాస్తవంగా ఇంకా కొంత అదనంగానే ఉండవచ్చని పరిశీలకులు చెపుతున్నారు. ఇప్పుడు క్రమబద్ధీకరణ పేరుతో ఈ 8 లక్షల ఎకరాలు పెద్దల పరమైతే తరువాత మిగిలిన భూములూ పేదల చేతుల్లోంచి పోతాయి. అంటే లక్షలాది మంది దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలకు జీవనాధారంగా ఉన్న ఈ భూములు ధనవంతుల పరమౌతాయి. పేదరికం పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్య ప్రజలకు మరిన్ని కష్టాలకు అవకాశం ఇస్తుంది. కనుక విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి